ప్రజాశక్తి
మంగళవారం 17 డిసెంబర్ 2024 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





ప్రారంభోపన్యాసం చేస్తున్న వి.ఉమామహేశ్వరరావు; సభలో ప్రతినిధులు

గత విద్యుత్ ఉద్యమాలను గుర్తుచేసుకోండి

● సర్దుబాటు భారాలపై కూటమి ప్రభుత్వానికి సిపిఎం నేత వి.ఉమామహేశ్వరరావు హెచ్చరిక

● ఉత్సాహంగా సిపిఎం కృష్ణాజిల్లా ప్రతినిధుల సభ ప్రారంభం

విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. లేకపోతే గతంలో జరిగిన విద్యుత్ ఉద్యమాలు పునరావృతమయ్యే అవకాశం ఉందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం కృష్ణాజిల్లా 25వ మహాసభలో భాగంగా సోమవారం చల్లపల్లిలోని మురాల రాజేష్‌నగర్ (చంద్రరాజేశ్వరావు వికాస కేంద్రం)లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. ఈ సభలో ఉమామహేశ్వరరావు ప్రారంభోపన్యాసం చేస్తూ వైసిపి ప్రభుత్వ హయాంలో అదానీ, సెకిలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందం వల్ల రాష్ట్ర ప్రజలపై 25 ఏళ్లలో రూ.2 లక్షల కోట్ల భారం పడుతుందని తెలిపారు. దీని ప్రభావంతో ఇప్పటికే పేద, మధ్య తరగతి వర్గాలకు వస్తున్న కరెంటు బిల్లులు రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. కరెంటు ఛార్జీల పెరుగుదలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అయితే కూటమి పాలకులు దీన్ని గుర్తించే స్థితిలో లేరని అన్నారు. గత విద్యుత్ ఉద్యమ అనుభవాలను సిఎం చంద్రబాబు పరిగణలోకి తీసుకుంటారో లేక అదానీకి లొంగిపోతారో తేల్చుకోవాలని హెచ్చరించారు. సిపిఎం కృష్ణాజిల్లా ప్రతినిధుల సభ ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమైంది. ప్రారంభ సూచికగా సిపిఎం పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద, సీతారాం ఏచూరి, మురాల రాజేష్ చిత్ర పటాల వద్ద నేతలు పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. మూడేళ్ల కాలంలో మృతిచెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులకు మహాసభ సంతాపం తెలిపింది. సిపిఐ, సిపిఐ ఎంఎల్ నేతలు సందేశాలిచ్చారు. జిల్లా నలుమూలల నుండి 177 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

(పూర్తి వివరాలు మెయిన్, టాబ్లాయిడ్ 5వ పేజీలో)

కాంట్రాక్టర్ల దోపిడీలో

రైల్వే కార్మికులు

● సరిగా వేతనాలు ఇవ్వరు ● ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించరు

● సెలవులు ఉండవు ● ఒటిలు చేయాలని బెదిరింపులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ రైల్వేస్టేషన్‌లో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల కష్టార్జితాన్ని, శ్రమను కాంట్రాక్టర్లు దోచుకుంటున్నారు. రైల్వేస్టేషన్, సమీప ప్రదేశాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల కింద వెయ్యి మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే వీరికి ఒక్క కాంట్రాక్టర్ కూడా కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మికుల కష్టార్జితాన్ని దోపిడీ చేస్తున్నారు. వీరుచేసే దోపిడీ, దురాగతాలు గురించి రైల్వే అధికారులకు తెలిసినా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు కాంట్రాక్టర్లు చట్టప్రకారం కార్మికులకు రోజుకు రూ.652 వేతనం ఇవ్వాల్సి ఉండగా, అందులో కోత విధిస్తున్నారు. ఇచ్చే తక్కువ జీతం కూడా ప్రతి నెలా సక్రమంగా ఇవ్వడంలేదు. మూడు నెలలు పని చేయించుకుని ఒకనెల జీతం ఇస్తున్నారు. కార్మికుల బ్యాంకు ఖాతాల్లో చట్టం ప్రకారం వేసిన జీతాలను కూడా కాంట్రాక్టర్ తాలూకా మనుషులు దగ్గరుండి, కార్మికులతో విత్ డ్రా చేయించి, మొత్తం డబ్బును కార్మికుడి నుండి తీసేసుకుని, దానిలో కొంత డబ్బును మాత్రమే కార్మికుల చేతికిచ్చి మోసం చేస్తున్నారు. కార్మికుల ఎటిఎం కార్డులను కూడా కొంత మంది కాంట్రాక్టర్లు తమవద్ద వుంచుకుని జీతాల పడిన తర్వాత వారే డ్రా చేసుకుని, ఆ డబ్బులో కొంత దోచేసి కొంత మాత్రమే కార్మికులకు ఇస్తున్నారు. చట్టం ప్రకారం వారాంతపు సెలవులు కూడా అమలు చేయడంలేదు. కార్మికులు సెలవు పెడితే, జీతం కన్నా ఎక్కువ మొత్తంలో జరిమానా విధిస్తున్నారు. ఎనిమిది గంటలపాటు విరామం లేకుండా విధులు నిర్వహించినా బలవంతంగా ఒటి డ్యూటీ చేయాలని ఆంక్షలు విధిస్తున్నారు. లేకపోతే పనిలో నుండి తీసేస్తామని బెదిరిస్తున్నారు. ఇదేమని అడిగిన కార్మికులను అన్యాయంగా పనిలో తొలగించటానికి, కక్ష సాధింపు చర్యలకు బరితెగిస్తున్నారు.

ఇఎస్ఐ కార్డు ఇవ్వరూ, పిఎఫ్ ఖాతా తెరవరు

అనారోగ్యానికి గురైనా ఇఎస్.ఐ కార్డు ఇవ్వరని, పిఎఫ్ ఖాతాలు తెరవటం లేదని కాంట్రాక్టు కార్మికులు చెబుతున్నారు. ఒకవేళ ఖాతా తెరిచినా ఆ ఖాతాల్లో డబ్బు జమ చేయటం లేదని వాపోతున్నారు. యజమాని కట్టాల్సిన వాటా డబ్బు కూడా కార్మికుని జీతం నుండే మినహాయిస్తూ వారి ఖాతాల్లో జమ చేయడంలేదు. దీనిపై పిఎఫ్ అధికారులు కూడా పట్టించుకోవటం లేదని అంటున్నారు. పనిలో ప్రమాదానికి గురైన కార్మికుడికి వైద్యం కూడా చేయించడంలేదు. ఒక్కోసారి గాయాలతోనే పని చేయిస్తున్నట్లు తెలిసింది. రక్షణ పరికరాలు ఇవ్వటం లేదని, పనిముట్లు కూడా కార్మికులతోనే కొనిపిస్తున్నారని కార్మికులు చెబుతున్నారు. కొత్తగా పనిలో పెట్టుకుంటే పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, పనిలో ఆపిన కార్మికుడికి పని ఇవ్వాలంటే కూడా డబ్బులు ఇవ్వకతప్పడంలేదని వాపోతున్నారు. బోనస్ గురించి అడిగితే సమాధానం చెప్పేవారే కరువయ్యారని అంటున్నారు. కార్మికులెవరైనా ప్రశ్నిస్తే వారిని అసభ్యంగా దుర్భాష లాడతున్నారు. మహిళలనే విచక్షణ కూడా చూపడంలేదు. ఒప్పందంలో ఉన్న కార్మికుల సంఖ్య కన్నా తక్కువ మంది పని చేస్తున్నా మొత్తం కార్మికులు పనిలో ఉన్నట్లుగా చూపుతున్నట్లు తెలిసింది. పనుల్లో నాసిరకం మెటీరియల్ వాడుతున్నట్లు విమర్శలు చోటుచేసుకుంటున్నాయి.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
సిఐటియు పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి.నారాయణ

రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు విజయవాడ పశ్చిమ సిటీ కార్యదర్శి ఇ.వి.నారాయణ డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్‌లో ప్లాట్ ఫారాల క్లీనింగ్, వాటర్ ఫిల్లింగ్, డీజిల్ లోకో షెడ్, కోచింగ్ డిపో, సిటిఎస్, ఓబిహెచ్ఎస్, క్రూ లాబీ, అనౌన్స్‌మెంట్, రన్నింగ్ రూమ్, పార్సిల్ ఆఫీస్ తదితర విభాగాల్లోని కాంట్రాక్ట్ కార్మికులకు చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్, బోనస్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు.



టిడిపిలో మంత్రి జోగి దుమారం

● మంత్రి సారథిపై లోకేష్ ఆగ్రహం? ● తప్పయిందని మంత్రి వివరణ



గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో మంత్రి సారథి, ఎంఎల్ఎ శిరీష, ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణతో మాజీ మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - జి కొండూరు : టిడిపిలో మాజీ మంత్రి జోగి రమేష్ వ్యవహారం దుమారం రేపుతోంది. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, పలాస ఎంఎల్ఎ గౌతు శిరీష, ఎపిఎస్ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి వైసిపికి చెందిన మాజీ మంత్రి, పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి జోగి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మంత్రి పార్థసారథిపై మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు జోగి రమేష్ నేరుగా అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై దాడికి మందీమార్బలంతో వెళ్లారన్న ఆరోపణలు ఉన్నాయి. అప్పటినుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు జోగిపై గుర్రుగా ఉన్నారు. ఇటీవల కాలంలో జోగి రమేష్ వైసిపిని వీడి టిడిపిలో చేరడానికి ఆసక్తి చూపినా ఆ పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వలేదని తెలిసింది. ఈ నేపథ్యంలో సోమవారం నూజివీడులో జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో మంత్రి సారథి, ఎంఎల్ఎ గౌతు శిరీషతో కలిసి జోగి పాల్గొన్నారు. దీనిపై టిడిపి అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంత్రి పార్థసారథితోపాటు ఎంఎల్ఎ గౌతు శిరీష వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది.

అనుకోనివిధంగా కలిశాం : మంత్రి పార్థసారథి

ఇదిలా ఉండగా ఈ వ్యవహారంపై మంత్రి పార్థసారథి వివరణ ఇచ్చారు. కులాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమంలో అనుకోకుండా మాజీ మంత్రి జోగి రమేష్ హాజరయ్యారని, ఆయన వస్తున్న విషయం తనకు తెలియదని పేర్కొన్నారు. జోగి వస్తున్నట్లు తెలిస్తే హాజరయ్యేవాడిని కాదని వివరణ ఇచ్చారు. పార్టీకి నష్టం కలిగించే పనులు తాను చేయబోనని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కూడా సారీ చెప్పానని ఆయన మీడియా సమావేశంలో చెప్పారు.

తెలియక జరిగిన పొరపాటు
ఎంఎల్ఎ గౌతు శిరీష

ఈనెల 15న జరిగే తన తాత గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణకు నెలరోజుల క్రితమే గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు తనను ఆహ్వానించారని పలాస ఎంఎల్ఎ గౌతు శిరీష తెలిపారు. ఆయన వారసురాలిగా ఈ విగ్రహావిష్కరణ తన చేతుల మీదగా జరగాలని కోరితేనే తాను వెళ్లానని పేర్కొన్నారు. అనుకోకుండా జోగి రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. జనసేన, టిడిపి, బిజెపిని ప్రజలు అఖండ మెజారిటీతో ప్రజలు గెలిపించారని, పార్టీకి నష్టం కలిగించే పనులు తాను ఎప్పటికీ చేయబోనని అన్నారు. వైసిపి నుండి టిడిపిలోకి రావడానికి అనేక మంది సిద్ధంగా ఉన్నా తాను అంగీకరించటంలేదని ఆమె పేర్కొన్నారు. మొత్తానికి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో జోగి రమేష్ పాల్గొనడం టిడిపిలో పెద్ద దుమారమే రేపింది. మంత్రి సారథి, ఎంఎల్ఎ శిరీష వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పిఎం సూర్యఘర్ అమల్లో బ్యాంకులే కీలకం

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : కుటుంబాలకు ఆర్థిక చేయూతకు, పర్యావరణ పరిరక్షణకు మేలుచేసే పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం అమలుకు బ్యాంకులే వెన్నెముక అని.. రుణ మంజూరు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పీఎం సూర్యఘర్‌పై బ్యాంకర్లతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకం ద్వారా రాయితీతో ఇంటిపై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకొని, విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ఈపథకం కరెంట్ జనరేషన్‌తో పాటు ఫ్యూచర్ జనరేషన్ బాగుకు వీలుకల్పిస్తుందన్నారు. శిలాజ ఇంధనాలపై ఒత్తిడిని తగ్గించి, పునరుత్పాదక ఇంధన వనరులను సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరముందన్నారు. రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని ఏడు శాతం తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ఏడాదికి దాదాపు

(మిగతా 2లో)

పిఎం సూర్యఘర్ అమల్లో బ్యాంకులే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

రూ. 32 వేలు ఆదా అవుతుందని వివరించారు. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా యూనిట్‌కు రూ. 2.09 ఆదాయం పొందొచ్చని వివరించారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. ఈనేపథ్యంలో పెద్దఎత్తున బ్యాంకు లింకేజీ దరఖాస్తులు వచ్చే అవకాశమున్నందని అన్నారు.

రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

ప్రజాశక్తి - గన్నవరం : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈనెల 17న గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు రాష్ట్రపతి గన్నవరం విమానాశ్రయానికి రానున్న నేపథ్యంలో కలెక్టర్ బాలాజీ సోమవారం విమానాశ్రయ ప్రాంగణంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి ప్రోటోకాల్ విధుల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతం చేయాలని కోరారు.

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీ స్థాయిలో ఉద్యమం

మాలల హక్కుల సంఘాల నేతలు

ప్రజాశక్తి-విజయవాడ : ఎస్సీ వర్గీకరణ విధానాన్ని వదులుకోకుండా, మాల-మాదిగల మధ్య చిచ్చుపెడుతూ రాజ్యాంగ విరుద్ధంగా వర్గీకరణ అమలుకు ముందుకు సాగితే కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వివిధ రూపాల్లో ఢిల్లీస్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ హెచ్చరించారు. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలోని 1108 ఉపకులాలకు శరాఘాతంగా తయారైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా న్యాయపోరాటంతోపాటు వీధి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ దశల్లో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఢిల్లీ స్థాయిలో మేధావులు, ఆయా పార్టీల నేతలను ఆహ్వానించి పెద్ద ఎత్తున రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. మాల-మాదిగల మధ్య ఎస్సీ వర్గీకరణ పేరుతో దేశంలోని మోడీ, రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపక్షాలు నేతలు చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి, పవన్‌కళ్యాణ్ చిచ్చుపెడుతున్నారని విమర్శించారు. మాలల హక్కుల సంఘాల జెఎసి కన్వీనర్ ఉప్పులేటి దేవీ ప్రసాద్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా నల్లపాడు వద్ద ఆదివారం నిర్వహించిన భారీ బహిరంగ సభ విజయవంతమైందన్నారు. ఇది అరంభం మాత్రమేనని అన్నారు. ఎస్సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు సమంజసం కాదన్నారు. క్రిమిలేయర్ విధానం ఎస్సీలకు అమలు కాదన్నారు. గతంలో ఇదే సుప్రీంకోర్టు చెప్పిందని అన్నారు. వర్గీకరణకు నియమించిన ఆర్ఆర్ మిశ్రా కమిషన్ కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు విభజనకు అవసరం ఉందా లేదా అని ఆలోచించలేదని, ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డైరెక్షన్‌లో వర్గీకరణకు శిపారస్సులు చేసిందన్నారు. ఈ సమావేశంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 14వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు మరియు అదనపు ఫ్యామిలీ కోర్ట్ జడ్జి: విజయవాడ
యమ్.హెచ్.ఓ.పి.నెం.77/2023

బిట్వీన్:
తూములూరి శివప్రసాద్ ...పిటీషనర్
మరియు
నిల్ ...రెస్పాండెంట్

పిటీషనర్ కు తమ్ముడైన తూములూరి శ్యాం ప్రసాద్ తండ్రి పేరు రామాంజనేయులు, నివాసం డోర్ నెం.41-6-25, గుర్రాల రాఘవయ్య వీధి, హరినాధపురం, కృష్ణలంక, విజయవాడ శారీరిక రుగ్మతలకు గురై, అతని మానసిక పరిస్థితి బాగా లేనందున అతనికి, అతని తల్లిదండ్రుల ఫ్యామిలీ పెన్షన్ తీసుకొనుటకు పిటీషనర్ను సంరక్షకుడిగా నియమిం చమని కోరుతూ పైకోర్టు నందు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ ది.10-01-2025 కి వాయిదా అయిఉన్నది. కనుకపిటీషనర్‌ను తూములూరి శ్యాంప్రసాద్‌కు సంరక్షకుడిగా నియమించు టకు ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరములు ఉన్న ఎడల పై తేదీన పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా గాని లేదా న్యాయవాది గారి ద్వారా గాని హాజరై వారి యొక్క ఆక్షేపణలు తెలియజేయగలరు.

శ్రీ కోర్టు వారి ఆదేశములు మేరకు ప్రచురించడం అయినది

విజయవాడ
తేదీ:15-12-2024

యమ్.ఆదినారాయణ రావు,
న్యాయవాది, విజయవాడ.

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి
I.A.No:1669/2023
IN
O.S. No: 23/2014

Between :
తోటకూర కమల్ బాబు మరియు ఒకరు
... పిటీషనర్/ వాది
మరియు
రాయసం ఆదిశేషు విఠల బాబు (డైడ్) మరియు 3 గురు ఇతరులు ..... రెస్పాండెంట్ / ప్రతివాదులు

To
1) రాయసం కుసుమ లక్ష్మీ కుమారి
(2వ రెస్పాండెంట్)
W/o లేటు ఆదిశేషు విఠల్ బాబు
2) రాయసం మణికంఠ రామకృష్ణ
(3వ రెస్పాండెంట్)
S/o లేటు ఆదిశేషు విఠల్ బాబు
3) రాయసం షణ్ముఖ శివ మురళీ రామకృష్ణ
(4వ రెస్పాండెంట్)

రెస్పాండెంట్స్ 2 to 4 చిరునామా
D.No: 30-08-26, అన్నదానం సమాజం రోడ్డు, దుర్గ అగ్రహారం, విజయవాడ (టౌన్ అండ్ మండలం) కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా.

పై నంబరు పిటీషన్ లో పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు పిటిషన్ నోటీసులు పంపిననూ తీసు కోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున, మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా పిటీషన్ నోటీసులు జారీ అగునట్లుగా పైకోర్టు వారు ఉత్తర్వులు దయ చేసినారు. మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల 23-12-2024 తేదిన ఉదయం 10.30 గంటలకు మీరు గానీ, మీ తరపు వకీలు గానీ పైకోర్టు ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకునేది.

వాయిదా తేది : 23-12-2024
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //
అద్దంకి :
తేది:16-12-2024 ఇట్లు
అడుసుమల్లి నాగార్జునరావు
వాది తరపు న్యాయవాది, అద్దంకి

దావా సమను
మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ. ఎస్.118/2024

శ్రీ సగ్గుర్తి వెంకటేశ్వరరావు ..... వాది
మరియు
శ్రీ కోట మోహన రావు మరియు ముగ్గురు.
..... .ప్రతివాదులు

1 మరియు 3 వ ప్రతివాదులు :
1. శ్రీ. కోట మోహన రావు, తండ్రి: (లేటు) లక్ష్మయ్య, ఇండియన్, లారీ డ్రైవర్, ఊర్మిళ నగర్, భవానిపురం, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కోర్టు పరిధి,
3. శ్రీమతి పులపాక ఆరోగ్యం, భర్త: రాజు, గృహిణి, పైపుల రోడ్, పాయకాపురం, విజయవాడ టౌన్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ కోర్టు పరిధి,

పై నెంబర్ దావాలో 1,3 ప్రతివాదులు అయిన మీ యొక్క హాజరు నిమిత్తం పలుమార్లు కోర్టు ద్వారా యున్నూ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా యున్నూ వాయిదాలు తెలియపరుస్తూ దావాలో సమన్లు పంపిననూ, మీకు అమలు కానందున, ప్రత్యామ్నాయ మార్గము ద్వారా సమనులు జారీ చేయవలసిందిగా కోరుతూ వాది పిటీషన్ దాఖలు చేయగా కోర్టు వారు మీ యొక్క హాజరు నిమిత్తం ప్రత్యామ్నాయ పద్ధతిలో అనగా పత్రికా ముఖంగా మీకు సమనులు జారీ చేయవలసిందిగా ఉత్తర్వులు యిచ్చి యున్నారు. కావున పై నెంబరు దావాలో 1,3, ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు వారి ఎదుట ది.23-12-2024 వ తేదీన ఉదయం గం. 10-30 ని. లకు వాయిదా వుండి యున్నందున, సదరు తేదీన కోర్టు వారి ఎదుట మీరు గాని, మీతరుపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరై అభ్యంతరములు తెలియజేసుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా పర్యవసానం తీర్మానించబడునని తెలియజేయడమైనది.

తిరువూరు,
ది.16-12-2024.
(శ్రీ కోర్టు వారి అనుమతితో ప్రచురించడమైనది)

ఇట్లు
మోదుగుమూడి శ్రీనివాసరావు,
ఎం.ఏ., బి.యల్,
న్యాయవాది
శాంతి నగర్, తిరువూరునగర పంచాయతి
ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్
సెల్: 9885292197

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఈ.ఎ 365/2024 ఇన్ ఈ.పి నె.217/2027
ఇన్
ఓ.యస్.నె.533/2009

బిట్వీన్:
Burma Eswaramma(Died) and others
...పిటీషనర్స్/డి.హెచ్.ఆర్స్
ఎదిరి
Arisetty Krishna Murthy and others
...రెస్పాండెంట్స్/జె.డి.ఆర్స్

To
R4: Yerru Lakshmi Bharathi, W/o Gandhi, R/o. Vaibhav Apartments, Gayathri Nagar, Benz Circle, Vijayawada, N.T.R Distrcit.

పై నెంబరులో ఈ.పి 127/2017లో ఈ.ఎ 365/2024 పిటిషన్‌లో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలనసినదిగా పై కోర్టు వారు ఆర్డరు వేస్తూ ది.27-12-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా:27-12-2024

శ్రీ చందు వెంకటేశ్వరరావు,
పిటీషనర్స్/డి.హెచ్.ఆర్స్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9440852446.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) :: AT :: GUDIVADA
O.S.NO. 165/2020

Between:-
Dasi Vijaya Lakshmi. ....Plaintiff.
AND
Nandipu Pandu Ranga Rao & others.
..... Defendants.

To:
D6. Nandipu Ajith Kumar, S/o. (Late) Koteswara Rao, Hindu, ala 40 years, C/o. Nandipu Laboratory, D.No. 1-1, 2nd line, HCG Cancer hospital, Madhura Nagar, Railway gate, Vijayawada, NTR District, Ph: 8179238625, 8686062067.

పై నెంబరు గల O.S నందు మీకు నోటీసు నిమిత్తం ది: 03.01.2025 వ తేదీకి వాయిదా అయిఉన్నది. సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల పరోక్షముగా, మీకు వ్యతిరేకముగా తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 03.01.2025.

మచిలీపట్నం,
తేది: 15.12.2024

ఇట్లు
జి. వి. రమణ,
న్యాయవాది, మచిలీపట్నం.
సెల్: 9393778888.

NOTICE
IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT MACHILIPATNAM
E.A. 46 /2023
IN
E.P. 24/2020
IN
O.S. 101 /2015

Between:
KhumbaAdilakshmi ..... D.Hr/Plaintiff
AND
Pippala Rambabu ....J.Dr/Defendant
To,
Pippala Rambabu,
S/o.Suryanarayana, Hindu, aged about 58 years,R/o.D.No.19/125-AB, KarmikaNagar, Gudivada, Krishna District. ....J.Dr/Defendant

The D.Hr/Plaintiff filed the above suit against the J.Dr/Defendant for recovery of mortgage debt and the same was decreed on 16.06.2016. Later on the D.Hr filed I.A.327/2017 for passing final decree and the decree was passed on 09.07.2019. Later on the D.Hr filed above E.P. for sale and the said matter was posted on 03.12.2021 in (Covid 19 pandemic) for issue notice to the respondent/J.Dr in the mean while for nonpayment of batta the matter was dismissed for default and the D.Hr filed petition to restore the said E.P. even though the D.Hr paid batta to the respondent/J.Dr through court and RP and it was not served and the case was posted to notice on 20.12.2024 at 10:30 A.M. for your appearance in person or through advocate failing which the matter will be decided exparte.

(By Order of the Court)
P. Devendra Kumar,
Advocate,
D.No. 4/226, Godugupeta,
Machilipatnam.
Cell 9393910428.

గ్రామపంచాయతీ కార్యాలయం, కొడవటికల్లు

ఆర్. ఓ.సి.నెం:10/2024. తేదీ: **16-12-2024,**

బహిరంగ వేలం ప్రకటన

యన్.టి.ఆర్. జిల్లా, చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ది: 19-12-2024 వ తేదీన గురువారం ఉదయం 11:00 గంటల నుండి కొడవటికల్లు గ్రామ సచివాలయం లో కృష్ణా నదిపై అడ్డరేవు నందు పడవ నడుపుటకు బహిరంగ వేలం పాట మండల పరిషత్ అభివృద్ధి అధికారి చందర్లపాడు వారిచే నిర్వహించబడును. పాటలో పాల్గొనే వారు ది: 19-12- 2024 వ తేదీన గురువారం ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల లోపు వేలంపాట షరతులకు లోబడి 25,000/-(అక్షరాల ఇరువది అయిదు వేల రూపాయలు) డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. డిపాజిట్ చెల్లించని వారు పాట పాడుటకు అర్హత లేదు. ఇతర విషయములను ఆఫీస్ పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

సదరు వేలం పాట ఏదైనా కారణముల చేత పూర్తికాని ఎడల మరుసటి రోజున కానీ, లేక నిర్ణయించబడిన తదుపరి తేదీల్లో కానీ జరపబడును. అటువంటి సందర్భాల్లో తదుపరి వేలం పాట కొడవటికల్లు సచివాలయం నోటీస్ బోర్డ్ నందు మరియు టామ్ టామ్ ద్వారా 'సమాచారం తెలియపరచబడును.

గమనిక: వేలం పాటను కారణములతో గాని ఎట్టి కారణము తెలుపకుండా గాని, వాయిదా వెయ్యు అధికారం నిర్వహణ అధికారికి కలదు.

సం/- పంచాయతీ కార్యదర్శి,
కొడవటికల్లు గ్రామపంచాయతీ.

ఉయ్యూరు నగర పంచాయతీ, కృష్ణాజిల్లా.

ప్రకటన

ఆర్.సి. నెం. 1840/ఎఫ్1/2024 తేది : **10/12/2024**

ఉయ్యూరు నగర పంచాయితీ పరిధిలో వ్యాపారము నిర్వహిస్తున్న వ్యాపార సంస్థల వారు ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో అడ్వాన్స్ డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు ఉయ్యూరు నగర పంచాయితీ కార్యాలయమునకు చెల్లించవలసియున్నది. ఈ ట్రేడ్ లైసెన్స్ ఫీజు రాబోవు సంవత్సరము అనగా 2025 నుండి పాత డి & ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులకు 10% శాతం పెంపుదల చేయడమైనది. ఈ లైసెన్స్ ఫీజులు తేది: 01-04-2025 నుండి అమలులోనికి వచ్చును. ఈ లైసెన్స్ రుసుములు ఫిబ్రవరి 25లోపు చెల్లించవలెను. పెంపుదల కౌన్సిల్ రెజల్యూషన్ నెం: 988 తేది: 30-11-2024 న ఉయ్యూరు నగర పంచాయితీ నందు ఆమోదము పొందినది. దీనిపై ప్రజలు తమ అభ్యంతరాలను ఒకనెలలోపు తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- కమీషనర్
ఉయ్యూరు నగర పంచాయితీ

విజయవాడ నగరపాలక సంస్థ

టెండరు - కం - బహిరంగ వేలము నోటీసు

ఆర్.సి. యన్3-13605/1991 తేది : **16-12-2024**

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన మహంతి ఫిష్ మార్కెట్ నందలి ప్లాట్‌ఫారము నెం. 89 (సీఇరియల్ నెం.7)ను టెండరు - కం - బహిరంగ వేలము ప్రక్రియ ద్వారా లీజుకు కేటాయించుటకు టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

మహంతి ఫిష్ మార్కెట్, ప్లాట్‌ఫారము నెం. 89 (సీరియల్ నెం.7)

వ. నెం.	కాంప్లెక్స్ పేరు	ఖాళీ ప్లాట్ ఫారము వివరం	ఒక్కొక్కషాపు /ఫ్లాట్ ఫారముల విస్తీర్ణం (చ.అ.లలో) (ఒక్కొక్కటికి)	ఆఫీసువారు నిర్ణయించిన అప్‌సెట్ వాల్యూ గుడ్‌విల్ (ఒక్కొక్కటికి) రూ.	ధరావత్తు (ఇఎండి) (ఒక్కొక్కటికి) రూ.	నెలసరి అద్దె (ఒక్కొక్కటికి) రూ.	షెడ్యూలు ఖరీదు+ జిఎస్‌టి ఒక్కింటికి రూ.	లీజుకాల పరిమితి
1	2	3	4	5	6	7	8	9
1.	మహంతి ఫిష్ మార్కెట్	PF89 (సీరియల్ నెం.7)	5.00 x 5.50 =27.50	96,948/-	24,240/-	2,693/-	3,000/- +540 (GST) =3,540/-	3 సం॥లు

షెడ్యూలు వివరములు :
టెండరు షెడ్యూలు జారీ చేయు కాల వ్యవధి : ది.17-12-2024 నుండి 23-12-2024 వరకు
(ఉ 11-00 గం.ల నుండి సా. 4-00 గం.ల వరకు)
టెండరు దాఖలు చేయు సమయం : ది. 24-12-2024 ఉ 11-00 గం.ల నుండి మ 2-00 గం.ల వరకు
బహిరంగ వేలము నిర్వహించు సమయము : ది. 24-12-2024 సా. 4-00 గం.లకు
టెండరు షెడ్యూలు పొదుటకు దాఖలు చేయు మరియు బహిరంగ వేలము నిర్వహించు ప్రదేశము :
ఎస్టేట్ సెక్షన్, సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయం ఆవరణలో

యితర వివరముల కొరకు సత్యనారాయణపురంలోని సర్కిల్-II కార్యాలయం ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

గమనిక : టెండరు తేది, సమయం, ప్రదేశం మార్చుటకు, టెండరు ఆమోదించుటకు, తిరస్కరించుటకు కమీషనరు గారికి అధికారము కలదు.

సం/- ఎస్టేట్ ఆఫీసర్

పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు సమయం కేటాయించాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : ఏ తల్లిదండ్రులైతే వారి పిల్లలతో అత్యధిక సమయం గడుపు తారో అలాంటి పిల్లలు ఉన్నత విద్యావంతులై అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. స్థానిక పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ వార్షికోత్సవ వేడుకల్లో సోమవారం రాత్రి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో విలువలు పెంపొందించాలన్నా, ఉన్నత విద్యావంతులు కావాలన్నా తల్లి దండ్రులు వారి విలువైన సమయాన్ని పిల్లలతో గడపాల్సి ఉందన్నారు. ఏ విద్యార్థి అయితే పట్టుదల లక్ష్యం మీద గురి కలిగి ఉంటారో అలాంటి పిల్లలు ఆశించిన లక్ష్యాలను చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి అలవాట్లతో పాటు డ్రగ్స్ లాంటి మహమ్మారి బారిన పడకుండా నిత్యం వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. బెల్ కంపెనీ ఏజీఎం డి సహదేవుడు మాట్లాడుతూ నిరంతర శ్రమ, లక్ష్యం మీద గురి ఉన్నవారు అత్యున్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. సిబిఎస్ఈ పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందికి , విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు అందజేశారు.

కేంద్ర మంత్రిని కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావుతో కలిసి కేంద్ర గ్రామీణ అభివద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను గుంటూరులోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోపిదేవి మండలం పెద్దకళ్ళేపల్లి పంచాయతీ శివారు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించమని గ్రామ సర్పంచి అర్జ రాధిక కోరగా ఆయన సానుకూలంగా స్పందించినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు అరజాకిరణ్ కాంత్, అరజా హరికృష్ణ పాల్గొన్నారు.

నూతన పరిశోధనలపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాలలో ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను ఈనెల 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు సోమవారం తెలిపారు . ఈ కార్యక్రమం "సెల్ థెరపీ: ఫార్మకలాజికల్ ఇన్సైడ్స్ అండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్" అనే అంశంపై నిర్వహించగా ఈ కార్యక్రమం ఫార్మాకాలేజీ విభాగంలో ఆవిర్భవిస్తున్న నూతన పరిశోధనలు, కణాల చికిత్స, క్లినికల్ ట్రయల్స్ ప్రాముఖ్యత మొదలగు వాటి అవగాహనకై నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ డాక్టర్ ఎస్ పవన్ కుమార్, ఫార్మా కాలజీ విభాగాధిపతి, విష్ణు ఫార్మసి కళాశాల భీమవరం, డాక్టర్ పి రాజేశ్వరి, అసోసియేట్ ప్రొఫెసర్, కె ఎల్ విశ్వవిద్యాలయం, గుంటూరు, ఆర్ కరిష్మా, సీఈఓ డాక్టర్ ఎ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపాల్ హిందూ ఫార్మసీ కళాశాల గుంటూరు, డాక్టర్ డి సందీప్, అసోసియేట్ ప్రొఫెసర్, చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ గుంటూరు. డాక్టర్ ఎస్.కె ఫైజన్ అలీ, ఫార్మాకాలేజీ విభాగాధిపతి, నిర్మల ఫార్మసీ కళాశాల, మంగళగిరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తో పాటు కార్యక్రమ కన్వీనర్ జి. మానస, అధ్యాపకులు డాక్టర్ ఎస్.కె. అమినాబీ, డాక్టర్ పి.రవిష, డాక్టర్ టి ప్రశాంతి పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనుల పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : గ్రామాల అభివద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామాలలో అధ్వానంగా ఉన్న రహదారులను నిర్మించి గ్రామపంచాయతీలలో సుపరిపాలన అందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని కోడూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు బండే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోడూరు మండల పరిధిలోని సాలెంపాలెం గ్రామంలో ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో నిర్మిస్తున్న 300 మీటర్ల సీసీ రోడ్డునిర్మాణ పనులను స్థానిక నేతలతో కలిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొప్పనాతి సత్యనారాయణ, అప్పికట్ల రవీంద్రబాబు, మోకా యానాదిరావు,గోగినేని సోమశేఖర రావు, బండే వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలిక కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత మూడు రోజులుగా కన్నబిడ్డ కనిపించక తీవ్ర ఆవేదనతో ఉన్న బాలిక తల్లిదండ్రులను నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ పరామర్శించారు. సోమవారం అవనిగడ్డ లంక బొమ్మ కాల్వ గట్టుపై గుడారాల్లో నివసిస్తున్న ఆవుల గోపి కొండాలమ్మలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదశ్యమైన చిన్నారి దివ్య ఆచూకీ కోసం పోలీసు బందాలు విస్తతంగా గాలిస్తున్నట్లు తెలిపారు. ఆందోళన చెందవద్దని తప్పకుండా బాలిక దొరుకుతుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా గాలింపు చర్యలు జరుగుతున్న తీరును ఎస్ఐలు శ్రీనివాస్, ప్రతాపరెడ్డి వివరించారు. బాలిక ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడిబాక శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్ పాల్గొన్నారు



బాలిక తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యం చెబుతున్న వెంకట్రాం, కూటమి నాయకులు

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎండిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-పమిడిముక్కల : గ్రామాల్లో పారిశుధ్య పనులు, తాగునీరు, కరెంటు, వైద్యం అన్ని విషయాలలో సుస్థిరత సాధించాలని మండల అబివృద్ధి అధికారి డి. వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పమిడిముక్కల మండల అభివద్ధి కేంద్రంలో గ్రామాల అభివృద్ధిపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎండిఒ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుభ్రత చర్యలు పాటించి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందాలని, రైతులకు నాణ్యమైన విద్యుత్తును ఇచ్చి పంట పొలాల రక్షణకు ఉపయోగపడాలని ఆయన అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు అందజేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ పథ్వీరాజ్, కరెంట్ ఎఇ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శ లక్ష్మీ, ప్రసాద్, స్వామి, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల్లో అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రెవిన్యూ సదస్సులో భాగంగా మండలంలోని పెంజెంద్ర గ్రామంలో సోమవారం రెవిన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు 4 అర్జీలను అధికారులకు రైతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రేమిల్లె తాతబ్బాయి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న అర్జీలు ద్వారా తమ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పర్వీన్ సుల్తానా, ఆర్ ఐ శివకుమార్, గ్రామ పెద్దలు బొప్పన శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని వీరంకిలాకులలో రెవెన్యూ సదస్సు సోమవారం జరిగింది. మండల తహసీల్దార్ నవీన్ కుమార్ పలువురు రైతులు భూసమస్యలపై ఆరు అర్జీలు సమర్పించారు. భూసంబంధిత సమస్యలపై ఏమైనా అభ్యంతరాలుంటే అర్జీ చేసుకోవచ్చని తహసీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ, గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, కిరణ్ కుమార్, పెద్దలు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కార్యకర్తకు పరామర్శ

ప్రజాశక్తి-విస్సన్నపేట: వైసిపి సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దేవినేని అవినాష్ అన్నారు. పుట్రెల గ్రామం సోషల్ మీడియా కార్యకర్త గిద్యోను అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని సోమవారం ఆయనని పరామర్శించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా లక్ష రూపాయలు, పార్టీ నాయకుల ద్వారా లక్ష రూపాయలు మొత్తం రెండు లక్షలు దేవినేని అవినాష్ పార్టీ నాయకులు కలిసి గిద్యోనుకు అందజేశారు. అనంతరం విస్సన్నపేట ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి రాజేష్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి జోగి రమేష్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర్ రెడ్డి, విస్సన్నపేట గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి, పుట్రెల గ్రామ సర్పంచ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

- రూ.6.30 లక్షల నగలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ మురళీకృష్ణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఐటీఐ(ఎలక్ట్రికల్) చదివి కరెంట్ పనులు చేసుకుని జీవిస్తున్న యువకుడు జల్సాగా బతకడానికి కాటూరులో ఓ వృద్ధురాలి ఇంటిలో బీరువా పగులగొట్టి బంగారు నగలు దోచుకుపోయికొన్ని రోజుల్లోనే పోలీసులకు దొరికి పోయిన ఉదంతం జరిగింది. ఈదొంగతనంకు సంబంధించిన వివరాలను కంకిపాడు సీఐ జె. మురళీకష్ణ, ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేశ్ బాబు సోమవారం విలేకరుల సమావేశంలో తెలియచేశారు. కాటూరు ఎస్సీ కాలనీకి చెందిన కొత్తూరి మధుబాబు తల్లితండ్రులతో కలసి కొంతకాలంగా కంకిపాడు-గొడవర్రు రోడ్డులో నివాసముంటున్నాడు. ఈక్రమంలో కాటూరు అంబేద్కర్‌నగర్‌లో ఉన్న తన తాతయ్య ఇంటికి మధుబాబు ఈనెల 13న వచ్చి ఎదురుగా ఉన్న సంతోషమ్మ అనే వృద్ధురాలి ఇంటిలో బీరువా తలుపులు పగులగొట్టి లోపల ఉన్న బంగారు నగలు దోచుకుపోయాడు. దీంతో నగలు కనబడకపోయే సరికి సంతోషమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు దర్యాప్తు చేసి ముద్దాయి మధుబాబును అరెస్టు చేసి విచారించగా బంగారు నగలు దొంగతనం చేసి అందులో కొన్ని తాకట్టుపెట్టి మిగిలినవి దాచిపెట్టినట్టు చెప్పాడు. దొంగిలించిన బంగారం సొమ్ము రూ.6,30,000 స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మురళీకష్ణ తెలిపారు.

ఆటోల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించొద్దు : ఎస్ఐ



ప్రజాశక్తి - గుడివాడ : పరిమితికి మించి ఆటోలలో స్కూలు పిల్లలను ఎక్కిస్తే చర్యలు తప్పవని గుడివాడ తాలూకా ఎస్ఐ ఎన్ చంటిబాబు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం దొండపాడు కాలనీ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంటిబాబు మాట్లాడుతూ స్కూల్ పిల్లలను ఆటోలో తీసుకెళ్ళే డ్రైవర్స్ అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ఎక్కువ పిల్లలను ఎక్కించుకొని రిస్కులో పడవద్దన్నారు. ఆటో డ్రైవర్లను నమ్మి తల్లిదండ్రులు పిల్లలను ఆటోలకు పంపుతున్నారని ప్రయాణంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైనా చిన్నారులు చెప్పుకోలేరన్నారు. ఇంటి దగ్గర ఎక్కించుకొని మొదలు ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. విద్యార్థులను తీసుకెళ్ళే ఆటోలు సిగ్నల్ లైట్, మిర్రర్స్, హార్న్ తప్పని సరిగా ఉండాలన్నారు. రహదారులపై బారీ వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో క్రాస్ చెయ్యొద్దని అట్టి వాహనాలకు దారి ఇచ్చి నెమ్మదిగా వెళ్ళడం మంచిదన్నారు.

బాలిక కిడ్నాప్ ప్రచారం అవాస్తవం : సిఐ

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలో కలకలం రేపిన బాలిక కిడ్నాప్ వ్యవహారం అంతా సరైన సమాచారం కాదని, ఇంట్లో ఆ బాలికను తిడతారనే భయంతో తప్పుడు సమాచారం ఇచ్చినట్లు కృష్ణలంక సిఐ నాగరాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. విజయవాడలో బాలిక కిడ్నాప్ అని జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. గుంటూరు వెంగళరావునగర్ మనిసిపల్ స్కూల్‌లో ఐదవ తరగతి చదువుతున్న 12 సంవత్సరాల ఎస్కె రీనా ను ఆమె తల్లి మందలించి హాస్టల్‌లో చేర్పిస్తామని అన్నందుకు...సోమవారం ఉదయం 11.30 గంటల సమయములో ఇంటి నుంచి పారిపోయి విజయవాడలో ఉన్న ఆ బాలిక పిన్ని ఇంటికి రావడానికి ...గుంటూరు నుంచి కార్ లిఫ్ట్ అడిగి వారధి వద్ద దిగింది. అక్కడి నుంచి నడుచుకుంటూవిజయవాడ పిఎన్ బస్టాండ్ వద్దకు చేరింది. ఇంట్లో తిడతారని తనను కిడ్నాప్ చేసి తీసుకొచ్చినట్లుగా పోలీసులకు స్టోరీ చెప్పినట్లు సిఐ తెలిపారు. ఈ క్రమంలో గుంటూరులో ఉన్న ఆ బాలిక తల్లిదండ్రులను రప్పించి, వివరాలు కోరగా, పైవిధంగా వివరించినట్లు ఆయన వివరించారు. బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు సిఐ తెలిపారు.

40వ డివిజన్‌లో కమిషనర్ పర్యటన




ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 40 వ డివిజన్‌లో మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్, 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్‌కు కార్పొరేటర్ యరడ్ల వివరించారు. డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపైకి వచ్చిన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సమస్యను పరిష్కరించాలని కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. డివిజన్‌లో కమిషనర్ ధ్యాన్‌చంద్ పర్యటన కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ప్రజాశక్తి-వన్‌టౌన్: టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం కొండ సోమవారం 49వ డివిజన్ టిడిపి సీనియర్ నాయకులు పానిక వెంకట్రావుకి కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 49వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పల్లెపోగు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దీటి ప్రభుదాస్, చుక్క నరేష్, ధనాల శ్రీనివాస్, హర్షద్ భాయ్ పాల్గొన్నారు.

అచ్యుత్‌కుమార్‌కు సాహిత్య పురస్కారం



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ప్రముఖ తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ప్రతిభా పురస్కారాన్ని ఇబ్రహీంపట్నం కు చెందిన విటిపిఎస్ ఉద్యోగి నేపా సత్యనారాయణ కుమారుడు నేపా సంతోష్ అచ్యుత్ కుమార్ ఆదివారం అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం అదిలాబాద్‌లో జరిగిన కవి సమ్మేళనంలో నాగరికత నీ పయనం ఎటువైపు అనే అంశం మీద జాతీయ స్థాయి కవితల పోటీ నిర్వహించారు. ఇందులో ఆధునిక అనాగరికుడు అనే కవితకు బహుమతి లభించిందని కవి తెలియజేశారు. బంగారు నంది అవార్డు గ్రహీత సాధనాల వెంకట స్వామి నాయుడు,మోటూరి నారాయణ రావు మరియు పైడి నవనీత రవీందర్ జ్ఞాపికతో సత్కరించారని తెలియజేశారు. కవి సమ్మేళనంలో నాలుగు రాష్ట్రాల కవులు వేడుకల్లో పాల్గొన్నట్లు తెలిపారు.

క్రీడా సామాగ్రి వితరణ



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విజయవాడ గొల్లపూడికి చెందిన యోగా సంస్థ మూలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.10 వేలు క్రీడా సామాగ్రిని సోమవారం పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఈ క్రీడా సామాగ్రిని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు చావా సతీష్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు తోట సురేంద్రబాబు, చెరుకూరి శ్రీనివాసరావు, వహీదాబేగంలకు అందజేశారు. గొల్లపూడికి చెందిన యోగా గురువు శరత్, సంస్థ సభ్యులు కృష్ణారావు, ఆలీ, లక్ష్మాజీ లు ఈ క్రీడా సామాగ్రిని అందజేశారు. ఇవే కాకుండా పాఠశాలలో పీఎంశ్రీ లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టులకు కావలసిన క్రీడా పరికరాలు కూడా అందజేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

387 పత్తి బోరాలు కొనుగోలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మార్కెటింగ్ యార్డ్ లో సోమవారం రైతులు తీసుకు వచ్చిన 387 పత్తి బోరాలను సిసిఐ బయ్యర్ నాయక్ కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. క్వింటాకు అత్యధిక ధర 7,346 రూపాయలు, అత్యల్ప ధర 7,271 రూపాయలకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. పత్తి పండించిన రైతులు ఈ క్రాప్ లో నమోదు చేసుకున్న రైతులు సచివాలయంలో పత్తి వివరాలు నమోదు చేసుకున్న తర్వాత బోరాలను సిసిఐ లో అమ్ముకునేందుకు మార్కెట్ యార్డుకు తీసుకురావాలన్నారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి సిసిఐలో అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు.



గంపలగూడెంలో అర్జీలు ఇస్తున్న రైతులు

గ్రామ సభలో వినతులు

ప్రజాశక్తి-గంపలగూడెం: సోమవారం పెనుగొలను గ్రామంలో జరిగిన రెవెన్యూ గ్రామసభలు మొత్తం 56 అర్జీలు వచ్చినట్లు మండల రెవెన్యూ ఆఫీసర్ వీరభద్రరావు తెలిపారు. ఆ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వివిధ భూములకు సంబంధించి ఆర్ఓఆర్ 16, సర్వేకై 40 అర్జీలు వచ్చాయన్నారు. వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తామని వీరభద్రరావు తెలిపారు. వీఆర్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. **వీరులపాడు:** బోదవాడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ తాసిల్దార్ షేక్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసభలో రెండు అర్జీలు రైతులు అందజేశారు.

ఎంఎల్ఎ వసంతకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : మండలంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకులు తెలుగు యువత మండల మాజీ అధ్యక్షులు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) ఆధ్వర్యంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాదుని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలుపుతూ రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూనపరాజుపర్వ ఎన్ఎస్‌పి కెనాల్ అధ్యక్షుడు నరెడ్ల బాలకృష్ణారెడ్డి, కోనా శివయ్య, భూక్యా గోపి, కె పుల్లయ్య, ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ లక్ష్మీశ ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారికి సూచనలు చేసి, అర్జీదారులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సంతప్తి చెందేలా దరఖాస్తులను పరిష్కరించాలని, రీఓపెన్ కాకుండా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని, ఎక్కడా నిర్లక్ష్యం అనేది కనిపించకూడదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర@2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిందని.. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివద్ధి తదితర 10 సూత్రాల ఆధారంగా రూపొందిన డాక్యుమెంట్‌కు సంబంధించి జిల్లాస్థాయి కార్యాచరణలోని లక్ష్యాల సాధనకు అధికారులు కషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సూత్రాలపై ప్రత్యేక దష్టితో శాఖలు తమ రోజువారీ కార్యకలాపాలు సాగించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీ), పీజీఆర్ఎస్‌కు అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని.. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సాంకేతికత అనుసంధానంతో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

శ్రీకారంచుడుతోందని.. ఇందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) వద్ధికి సమన్వయంతో పనిచేయాలని.. వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు పారిశ్రామిక, సేవారంగాల్లో మరింత అభివద్ధికి అవకాశమున్న అంశాలపై దష్టిసారించాలని సూచించారు. జిల్లాలో పర్యాటకం అభివద్ధికి మంచి అవకాశాలున్నాయని, ఈ దిశగా కూడా ఆలోచించాలన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సర్కిల్-3 కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర కమిషనర్ పాల్గొని ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు. సర్కిల్ 3 కార్యాలయంలో ఆరు ఫిర్యాదులు అందగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సర్కిల్ 1, 2 మరియు ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రజా ఫిర్యాదులను కమిషనర్ పరిశీలించారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 11 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం జరిగింది. డిసిపి ఉదయారాణి 73 ఫిర్యాదులను స్వీకరించారు. వికలాంగులు, వృల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు.


భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లు పరిశీలన



ప్రజాశక్తి-వన్‌టౌన్ : భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు సోమవారం పరిశీలించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరిగే భవానీ దీక్షా విరమణల సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి అమ్మవారి దీక్ష స్వీకరించిన భక్తులు దీక్షా విరమణ నిమిత్తం పెద్ద ఎత్తున్న విచ్చేస్తారు. ఈ నేపద్యంలో దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లును పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు, ఆలయ ఈవో కె.ఎస్. రామారావు, ఈఈలు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, టి. వైకుంఠరావు, డిఈఈ లు మరియు ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి జరుగుచున్న పనుల గురించి చర్చించారు. సీతమ్మ వారి పాదాలవద్ద కేశఖండన శాల పనులు, హోల్డింగ్ పాయింట్లు, క్యూ లైన్లు తదితర ఏర్పాట్లను సమీక్షించి సూచనలిచ్చారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని కాకాని నగర్ లో లెమన్స్ ఇవాంజికల్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక సంఘ కాపరి శాంసన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పాటల ఆరాధన (సెమీ క్రిస్మస్) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు, పురుషులు పాటలు, నాటిక ఆహుతులను అలరించాయి. అనంతరం విజయవాడకు చెందిన పాస్టర్ డాక్టర్ జాషువా క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి, మల్కాపురం, కోదాడ, చందర్లపాడు ఎల్ఈఎఫ్ పాస్టర్లు ఏ రాజారావు, ఏసు పాదం, టి బాబురావు, జయంతి రావు, సంగస్తులు, విశ్వాసులు పాల్గొన్నారు.



చేపల మార్కెట్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-వన్‌టౌన్: హనుమంతరాయ చేపల మార్కెట్‌లోని డ్రెయిన్లు, తాగునీటి కుళాయిలను ఏర్పాటు చేసి మార్కెట్‌ను అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటామని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. జోనల్ కమిషనర్ రమ్య కీర్తన సంబంధిత అధికారులతో కలిసి సోమవారం 53వ డివిజన్‌లోని హనుమంతరాయ చేపల మార్కెట్, కొత్తపేట, గులాం మొహిద్దిన్ స్ట్రీట్, తదితర ప్రాంతాలలో పర్యటించారు. చేపల మార్కెట్‌లో త్రాగునీరు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ప్రవేశ ప్రాంతంలో గేట్లు ఏర్పాటు చేయాలని స్థానిక వ్యాపారస్తులు తెలియజేశారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలను పరిష్కరిస్తామని ప్రత్తిపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు. మార్కెట్‌లో ఉన్న ఖాళీ దుకాణ సముదాయాల వివరాలను అందించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వర రెడ్డి, అర్ఐ సత్యనారాయణ, కూటమి నేతలు బొల్లేపల్లి కోటేశ్వరరావు, వేంపల్లి గౌరీ శంకర్, పోతిన అవినాష్ తదితరులు పాల్గొన్నారు.





డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మైలవరం: రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివద్ధి లక్ష్యమని శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ అన్నారు. మండలంలోని వెల్వడం గ్రామంలో సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మిగిలిన సమయం అంతా అభివద్ధిపైనే అన్నారు. జన్మభూమి పై మమకారంతో తన స్వగ్రామమైన వెలవడంలో ప్రవాస భారతీయులు అనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్విఆర్సి కళాశాల చైర్మన్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కారు

ప్రజాశక్తి-వత్సవాయి

వత్సవాయి మండలం, భీమవరం గట్టు టోల్గేట్ సమీపంలో సోమవారం కారు అదుపు తప్పి గుంతలోకి దూసుకెళ్లింది. విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్తున్న కారు నేషనల్ హైవే 65 భీమవరం గట్టు టోల్గేట్ సమీపంలోకి రాగానే అదుపు తప్పింది. నిద్ర మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదమూ జరగలేదు.

అమరులకు నివాళులు

● ఉత్సాహంగా సిపిఎం కృష్ణాజిల్లా ప్రతినిధుల సభ ప్రారంభం ● మృతులకు సంతాపం



జెండా ఆవిష్కరిస్తున్న భీమవరపు సుబ్బారెడ్డి



మాట్లాడుతున్న వై. నరసింహారావు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి/చల్లపల్లి : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కృష్ణాజిల్లా 25వ మహాసభలో భాగంగా సోమవారం కృష్ణాజిల్లా చల్లపల్లిలోని మురాల రాజేష్‌నగర్ (చండ్ర రాజేశ్వరరావు వికాస కేంద్రం)లో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. జిల్లాలో ఎంపికైన ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. ప్రారంభ సూచికగా సిపిఎం పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు భీమవరపు సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.పుణ్యవతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, సిహెచ్. బాబూరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబుతోపాటు సభకు హాజరైన ప్రతినిధులు పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు.

సంతాప తీర్మానం : గత మహాసభ నుంచి ఈ మహాసభ వరకు మూడేళ్ల కాలంలో మృతిచెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులకు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి.వి.లక్ష్మణస్వామి సంతాపం తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మురాల రాజేష్‌తోపాటు పలువురు నాయకులు, ప్రముఖులకు ప్రతినిధులు సంతాపం తెలిపారు. కొద్దిసేపు నిలబడి మౌనం పాటించారు. సీతారాం ఏచూరి, రాజేష్ చిత్రపటాలకు ఎస్.పుణ్యవతి, వి.ఉమా మహేశ్వరరావు, సిహెచ్ బాబూరావు, వై.వెంకటేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతులకు జోహార్లర్పించారు.

కమిటీల ఎన్నిక : మహాసభకు హాజరైన ప్రతినిధులు కమిటీలను ఎన్నుకున్నారు. అధ్యక్షవర్గంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, కె.శివనాగేంద్రం, ధనశ్రీ, తీర్మానాల కమిటీకి టివి.లక్ష్మణస్వామి, సిహెచ్.రాజేష్, పోలినాయుడు, పి.చంద్రపాల్, అర్హతల కమిటీకి బి.సుబ్రహ్మణ్యం, అజ్మీరు వెంకటేశ్వరరావు, ఓ.గంగాధర్‌ను ఎన్నుకున్నారు.

విద్యుత్ భారాలు ఉపసంహరించుకోవాలి : విద్యుత్ ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల భారాలను ప్రజలపై మోపడాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్లు అమర్చడాన్ని మానుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నాయకులు అజ్మీర్ వెంకటేశ్వరరావు బలపరిచారు. ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు.

ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలు : సిపిఐ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్

సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయకులు బండారు వెంకటేశ్వరరావు సౌహార్ద సందేశం ఇస్తూ ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. బిజెపి పాలనలో దేశ వ్యాప్తంగా మతోన్మాదం పెరిగిపోతోందని, రాష్ట్రం లో విద్యుత్ ఛార్జీల పేరుతో ప్రజలపై కూటమి ప్రభుత్వం భారం మోపుతోందని పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడానికి సిపిఎం మహాసభలో కర్తవ్యంగా తీసుకుని ఆదిశగా ముందుకు వెళ్లాలని అన్నారు.

ప్రజా పోరాటాల విస్తృతి
సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

గత మూడేళ్లలో జిల్లాలో జరిగిన ప్రజా ఉద్యమాలు, పోరాటాలను సమీక్షించుకుని, రాబోయే మూడేళ్లకాలంలో ప్రజా ఉద్యమాలను మరింత విస్తృత పరచడానికి మహాసభలో కర్తవ్యాన్ని తీసుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు తెలిపారు. గత మూడేళ్ల కాలంలో జిల్లాలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక, కర్షక పోరాటాలను ఆయన కార్యదర్శి నివేదికలో ప్రవేశపెట్టారు. అనంతరం మహాసభకు హాజరైన ప్రతినిధులు రంగాలు, ప్రాంతాల వారీగా చర్చించారు. ప్రతినిధుల సభ ప్రాంగణంలో ప్రజాశక్తి బుక్‌స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ప్రజా నాట్యమండలి సీనియర్ నాయకులు జగన్ విప్లవగేయాలు ఆలపించారు.

డాక్టర్ డిఆర్‌కె స్వాగత సందేశం : మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డి.ఆర్.కె ప్రసాద్ స్వాగత సందేశం పంపారు. ఆ సందేశాన్ని నందేటి శ్రీనివాసరావు మహాసభలో చదివి వినిపించారు. మహాసభకు జిల్లా నలుమూలల నుంచి మొత్తం 177 మంది ప్రతినిధులు హాజరయ్యారు.



టివి లక్ష్మణస్వామి



పి.రంగారావు



సిపిఐ జిల్లా కార్యదర్శి తాతయ్య



సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు



ప్రజాశక్తి బుక్‌స్టాల్‌లో పుస్తకాలు చూస్తున్న నాయకులు



సిపిఎం పతాకావిష్కరణలో ప్రతినిధులు

కన్నుల పండువగా కళ్యాణం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఉన్న వెంకటేశ్వర స్వామి విశేష కళ్యాణం సోమవారం కన్నుల పండువగా జరిగింది. మహాక్షేత్ర నవమ వార్షికోత్స వాల్లో భాగంగా ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవదేవుని విశేష కల్యాణాన్ని కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని రకరకాల పుష్పాలతో అలంకరించారు.

చక్రస్నానం : శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. సోమవారం ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను స్నపన మండపం వద్దకు తోడ్కొని వచ్చి పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం నిర్వహించి ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో ఉన్న కోనేటిలో చక్రస్నానం జరిపించారు. శ్రీ వారిచక్రస్నానం, కళ్యాణంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధా రెడ్డి, పీ వీ సుబ్బారెడ్డి, సుమలత, పీ వీరారెడ్డి, విజయలక్ష్మి, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ పీ. నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు, వారి కుటుంబసభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఎన్‌డిఆర్‌ఎఫ్ క్యాంపును సందర్శించిన హోంమంత్రి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కొండపావులూరు గ్రామంలో గల 10వ బెటాలియన్ ఎన్‌డిఆర్‌ఎఫ్ క్యాంపును సోమవారం ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ కమాండెంట్ డి.వి.ఎన్ ప్రసన్న కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి ఎక్విప్మెంట్ గ్యాలరీని, క్యాంపును చూశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ 10వ బెటాలియన్ జవాన్ల అంకిత భావం, విధులపై ఉన్న భక్తిని ప్రశంసించారు. అనంతరం హెూం మంత్రి అనిత ఎన్‌ఆర్‌ఎఫ్ జవాన్లతో సంభాషించారు. విపత్తుల సమయంలో జవాన్లు చేస్తున్న సేవలు మరువలేని వని చెప్పారు. అనంతరం క్యాంపు ఆవరణలో మొక్కలు నాటారు.



ఎక్విప్మెంట్‌ను పరిశీలిస్తున్న హోంమంత్రి అనిత



పంపిణీ చేసిన మోడల్ పేపర్స్‌తో విద్యార్థులు

యుటిఎఫ్ మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చంద్రశేఖర్ సహకారంతో 66 మంది పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ 2025 మోడల్ టెస్ట్ పేపర్స్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధారాణి, జోగిరాజు, నాగేశ్వరావు,మల్లేశ్వరరావు, అనురాధ, బబిత, నాగలక్ష్మి, వసుంధర, కళ్యాణి పాల్గొన్నారు.

నిర్మల్ భవన్లో థెరిస్సా విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక కృష్ణలంక నివాసి నడికట్టు వెంకట సుబ్బమ్మ భర్త పెద వెంకటరెడ్డి, కుమారులు శివారెడ్డి, మల్లిఖార్జునరెడ్డిల జ్ఞాపకార్థం రాఘవయ్య పార్కు దగ్గర ఉన్న నిర్మల్ హృదయ్ భవన్‌లో పెద్ద మొత్తంలో ఖర్చు చేసి మథర్ థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, దానిని నిర్మల్ హృదయ్ భవన్ సిస్టర్ మేరి ఎన్సిల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిస్టర్ మాట్లాడుతూ.. .దాతల సహకారంతో తాము పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భవన్ ప్రాంగణంలో ఎంతో విలువైన మథర్‌థెరిస్సా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వెంకట సుబ్బమ్మను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. గుంటక పూర్ణారెడ్డి బంధువులు ఎన్ హరినారాయణ పాల్గొన్నారు.



నేడు ఉయ్యూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధికల్పన శాఖ, డిఆర్డిఎ సిడాప్, ఎన్ఏసీ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చుటకు ఈనెల 17న ఉయ్యూరులో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, నైపుణ్యాభివద్ధి అధికారి పి. నరేశ్ కుమార్ సోమవారం ఓసంయు క్త ప్రకటనలో తెలిపారు. బస్ స్టాండ్ సమీపాన శ్రీలంక కాలనీలో ఎన్ఏసీ ట్రైనింగ్ సెంటర్‌లో జరిగే జాబ్ మేళాలో బజాజ్ క్యాపిటల్, మెడిస్ హెల్త్ సర్వీసెస్, గూగుల్ పే వంటి ప్రముఖ కంపెనీలవారు పాల్గొంటారని తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఫా ర్మసి పూర్తిచేసి 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపికైన వారికి నెలకు షుమారు రూ. 12 వేల నుండి రూ.20వేల వరకు పని అనుభవాన్ని బట్టి వే తనముతో పాటు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలిపారు.

ఎరువుల దుకాణాలు ఎప్పుడు తెరుచుకుంటాయో..?

ప్రజాశక్తి-మోపిదేవి : ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు జరుగుతున్న సమాచారంతో మోపిదేవిలో దుకాణాలు మూత పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది విజిలెన్స్ అధికారుల బందాలు ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండటంతో మోపిదేవి మండలంలో దుకాణాలు తెరవడంలేదు. మూడు రోజులుగా కష్ణా జిల్లాలో విస్తతంగా విజిలెన్స్ బందాలు తనిఖీలు చేస్తూ ఉండగా తూనికలలో తేడాలు ఉన్నట్లు అధికంగా గుర్తించారు. మోపిదేవిలో దుకాణాలు మూడురోజులుగా తాళాలు వేసి ఉండటం చూసి మందుల అవసరాల నిమిత్తం వచ్చిన రైతులు వెనుతిరిగి వెళుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ సోదాలు జరుగుతాయో.. ? దుకాణాలు ఎప్పటికీ తెరుచుకుంటాయో.. ? అనే పొరుగునే ఉన్న అవనిగడ్డ, చల్లపల్లిలకెళ్ళి అవసరమైన ఎరువులు పురుగు మందులు కొని తెచ్చుకుంటున్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



ప్రజాశక్తి-విజయవాడ: తూర్పు నియోజకవర్గంలోని 16వ డివిజన్ గాయత్రీ రోడ్డులో నివశిస్తున్న తోట నాగ వర్షిత ప్రమాద వశాత్తు బిల్డింగ్‌పై నుంచి పడింది. రెయిన్‌బో హాస్పిటల్‌లో చికిత్స పొందుతుంది. పాప తండ్రి ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో 15వ డివిజన్ తరుపున డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు చేతుల మీదుగా రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

మోడల్ పేపర్లు ఆవిష్కరణ



మోడల్ పేపర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-తిరువూరు: యుటిఎఫ్ రాష్ట్ర ప్రచురణల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించబడిన పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లను ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణ రావు ఆదివారం రాత్రి తిరువూరు సత్య బి. ఈడి కళాశాలలో యూటీఎఫ్ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం రూపొందిస్తున్న ఈ మోడల్ టెస్టు పేపర్లు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటున్నాయని లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్యామ సుందరరావు, యూటీఎఫ్ నేతలు బి.ప్రమీల, ఆపర్ణ, భరతకుమారి, పి.నాగేశ్వరరావు, ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భవిత దివ్యాంగుల డే కేర్ సెంటర్ నందు జిల్లా కౌన్సిల్ సభ్యులు రిటైర్డ్ లెక్చరర్ కొత్త భాను ప్రసాద్ సహాయంతో దివ్యాంగులైన పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు, తదితర సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ మారం అమరయ్య, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చవట నాగేశ్వరరావు, కార్యదర్శి పబ్బతి గుప్తా, కోశాధికారి మహంకాళి శేఖర్, భవిత డే కేర్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యుత్ సిబ్బంది ర్యాలీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్‌లో ఎనర్జీ కన్జర్వేషన్ వీక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాలలో భాగంగా విద్యుత్‌ను అందరూ పొదుపు చేయాలని, విద్యుత్‌ను ఆదా చేసి భావి తరాలకు భరోసా కల్పించాలని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సోలార్ ప్యానెల్‌లను వినియోగించుకోవాలని తద్వారా విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయని నినదించారు. ఈ ర్యాలీలో విజయవాడ రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం వసంతరావు, ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే వై కొండల్ రావు, జగ్గయ్యపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, మైలవరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధాకర్, డివిజన్లోని 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 70 మంది విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ఐటిసి అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: గృహ పరిశుభ్రత బ్రాండ్, వేపతో తయారైన ఐటీసీ నిమైల్ శుభ్రపరచడంలో సమానత్వాన్ని పెంపొందించేందుకు అనువుగా ఈ క్లీన్ ఈక్వల్ మిషన్‌ను రూపొందించినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ సంజయ్ శ్రీనివాస్ తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నేటి తరం బాలలకు శుభ్రంగా ఉండడం, పరిశుభ్రతకు సంబంధించిన ప్రాథమిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

నిజాయితీపరుడు కోటిలింగం : కాశీనాథ్



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సిపిఎం సీనియర్ నాయకులు, సిపిఎం మాజీ కార్పొరేటర్ శీలం కోటిలింగం 33వ వర్థంతి సభ రామలింగేశ్వరనగర్లోని శీలం కోటిలింగం స్మారక గ్రంథాలయంలో జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, తూర్పు నగర కార్యదర్శి పుప్పాల కృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ శీలం కోటిలింగం నిజాయితీ పరుడుగా పని చేసిన నాయకునిగా ప్రజల మనసుల్లో ఉన్నారన్నారు. రామలింగేశ్వరనగర్ ఏర్పాటుకు, అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శివర్గ సభ్యులు బి.చిన్నారావు, టి.చంద్రశేఖర్, నాయకులు గురుమూర్తి, జి.కె.ప్రసాద్, నాగేశ్వరరావు, రవీంద్ర, శాంతి, ఆషా, సాయి తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్ సందర్శన




ప్రజాశక్తి-తిరువూరు: ఎల్ సిఐఎఫ్ గ్లోబల్ గ్రాండ్స్ విభాగం స్పెషలిస్ట్ హెడ్‌న్ రిచ్ సోమవారం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్‌ను సోమవారం సందర్శించారు. డయాలసిస్ సెంట ర్లో రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. డయాలసిస్ కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయా లు మిషనరీ అవసరాలను తిరువూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వసుమర్తి వెంకటేశ్వరరావు హెడెన్ రిచ్‌కి వివరించారు. 2020 26 ఆర్థిక సంవత్సరంలో ఎల్సిఐఎఫ్ నిధుల నుంచి డయాలసిస్ సెంటర్‌కు గ్రాంట్ విడుదల చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఖన్నా, సుధాకర్ రెడ్డి, శాంతి, గద్దె శేషగిరి, ఆంజనేయులు, ముల్కూరు ఉపేంద్ర, నివృత్తరావు, కోటిరెడ్డి, ప్రసాద్, చక్రధర్ పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి : తాతయ్య



ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్‌తో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించాలి. వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించడంతోపాటు వారికి అందించే ప్రతి వైద్య సేవలను బాధ్యతగా అన్ని స్థాయిలలో ఆసుపత్రిలో సేవలు అందించాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. హాస్పిటల్ అభివద్ధికి కావలసిన సౌకర్యాలను మెరుగు పరచడానికి కావాల్సిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివద్ధి కమిటీ సభ్యులు ఎలమంచిలి వెంకటలక్ష్మి, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు మరియు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ పాల్గొన్నారు.



సంగయ్యకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: తెలుగు భాషా అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేస్తున్న లగడపాటి సంగయ్యను కెవిఆర్ కళాశాల పూర్వపు విద్యార్థి, ది న్యూ ఇండియన్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్ కలిశారు. ఈ సందర్భంగా లగడపాటిని శాలువాతో సత్కరించారు. డాక్టర్ లగడపాటి సంగయ్య మాట్లాడుతూ నేటి తరం యువత తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలుసుకోవడానికి కషిచేయాలని కోరారు. తెలుగు భాషా నాగరికత ఎంతో గొప్ప విలువలు కలిగి ఉందని, అనాటి శాసనాలు, అప్పటి స్థితి గతులు కొంత మేరకైన నేటి యుగానికి అందిచాలనే అలోచనలతోనే పరిశోధనలు చేస్తున్నానని అన్నారు. త్వరలోనే తెలుగు భాష అభివృద్ధికి, వివిధ అంశాలను పొందుపర్చిన అనేక పుస్తకాల సమాహారానికి ప్రాణం పోయనున్నట్లు సంగయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మాదిరాజు వెంకట సుబ్బారావు, అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బెంజ్ సర్కిల్ శాఖ,
సితార టవర్స్,యెన్ సి బి యెన్ కాలనీ
విజయవాడ -520010
ఫోన్ : 9326716091

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజి సర్కిల్ శాఖ, అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు తేది. 24-09-2024 న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి రూ.8,20,557 పై (రూపాయలు. ఎనిమిది లక్షల ఇరవై వేల ఐదు వందల యాబై ఏడు మరియు ఇరవై పైసలు మాత్రమే) చెల్లించవలసినదిగా ఋణగ్రహీత 1) శ్రీమతి చెరుకూరి శిరీష, తండ్రి. గోవింద రామయ్య మరియు శ్రీమతి చెరుకూరి రత్నకుమారి, భర్త. గోవింద రామయ్య, 64-9-8/5, ఎయిర్‌టెల్ టవర్స్ దగ్గర, పటమట లంక, విజయవాడ-10, 2) శ్రీమతి చెరుకూరి శిరీష, తండ్రి. గోవింద రామయ్య మరియు శ్రీమతి చెరుకూరి రత్నకుమారి, భర్త. గోవింద రామయ్య, 12-187, ఆదర్ష్ నగర్, ఐడిపియల్ కాలని ఎదురుగా, హైదరాబాద్-500037.

సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు తేది. 16-12-2024 న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా (ప్రస్తుతం ఎన్.టి.ఆర్ జిల్లా.), విజయవాడ రిజిస్ట్రార్ జిల్లా, గుణదల, గుణదల సబ్-రిజిస్ట్రార్ ప్రాంతం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం,విజయవాడ టౌన్‌లో ఆర్.యస్ నెం.394/1, 393/1 MW No.33 కలిగి మొత్తం 635 చ.గ.లలో 508 చ.గ.ల విస్తీర్ణంలో ల్యాండ్ & భవనం అసెస్‌మెంట్ నెం.40544సి (పాతది), అసెస్‌మెంట్ నెం.294394(కొత్తది), డోర్ నెం.54-16-20/10, తూర్పు వైపు భాగం వైడ్ రెజిడ్. సేల్ డీడ్ నెం.3672/1978 & 3430/1978 SRO విజయవాడ.దీనికి హద్దులు: తూర్పు: జాతీయ రహదారి ఫెదర్ రోడ్డు, దక్షిణం: పునుకోలు సూర్య నారాయణకి అమ్మిన ఆస్తి, పడమర: సెంట్రల్ ఎక్సైస్ కాలని ప్లాట్ నెం.3లో వై. రవి మరియు ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్.

తేది : 16-12-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
బెంజ్ సర్కిల్ శాఖ,
విజయవాడ-520010.
ఫోన్: 93267 16091

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి, భర్త: పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి, 2) శ్రీ పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి, తండ్రి: పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, డి.నెం. 3-108-1, ఫ్లాట్ నెం.504, మల్లెముడి వారి వీధి, పిన్నమనేని హైట్స్, రామవరపాడు, విజయవాడ, కృష్ణా జిల్లా-521107. 3) శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి, భర్త: పెద్దిరెడ్డి శ్రీరామిరెడ్డి, 4) శ్రీ పెద్దిరెడ్డి శ్రీరామి రెడ్డి, తండ్రి: పెద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, డి.నెం. 52-1/11-1ఏ, వెటర్నరీ కాలనీ, గుణదల, విజయవాడ-520008.

ఋణ స్వభావం	మొత్తము (రూ.) లక్షలలో	తేది. 29-11-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
160930100006913	9,00,000/-	5,29,733.01 పై
160930100025893	2,50,000/-	1,28,604.80 పై
మొత్తం	11,50,000/-	6,57,937.81 పై

డిమాండ్ నోటిసు తేది. 12-12-2024

స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, గుణదల సబ్ రిజిస్టరి, రామవరప్పాడు గ్రామం, డోర్.నెం.2-79 దగ్గరి, ఆర్.యస్.నెం.127/3లో మొత్తం 1512.22 చ.గ.లలో 30 చ.గ.లలో గల అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా. దీనికి హద్దులు **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** కల్లెపల్లి బాపిరాజు గారి ద్వారా అమ్మిన ఆస్థి, **పడమర:** రోడ్డు,**ఉత్తరం:** వీరమాచినేని రంగారావు గారి ద్వారా ఇతరులకు అమ్మిన ఆస్థి. షెడ్యూల్-బి: పిన్నమనేని హైట్స్, నాల్గవ అంతస్తులో 990 చ.అ.ల ప్లింత్ ఏరియా, 90 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సులభ హక్కులతో ఫ్లాట్ నెం.504 ఈ దిగువ హద్దులలో డీడ్ నెం. 6237/2011 ది.28-10-2011 **శ్రీమతి పెద్దిరెడ్డి విజయలక్ష్మి** గారికి చెందిన స్థలం. దీనికి హద్దులు **తూర్పు:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై, **పడమర:** కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా బెంజ్‌సర్కిల్ శాఖ వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ది. 29-11-2023 తేదిన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌క్షట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్సె, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహ ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెప్ట్స్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 12-12-2024
ప్రదేశం : విజయవాడ

సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

'మీకోసం' అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యత : డిఆర్‌ఓ



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని, జిల్లా, డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో మరింత చురుకుగా పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి డిఆర్ఓ తో పాటు మీకోసం లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆకాంక్షల మేరకు వివిధ శాఖలకు చెందిన అన్ని స్థాయిల్లో అధికారులు సానుకూల దక్పథంతో వారికి అందిన గ్రీవెన్స్ క్షుణ్ణంగా చదివి, సమస్య తెలుసుకొని, మనస్ఫూర్తిగా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎన్ సి హెచ్ నరసింహులు, జిల్లా ఉపాధి అధికారి దేవరపల్లి విక్టర్ బాబు,ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, సర్వే ఏడి జోషేల పాల్గొన్నారు.

ఈ క్రాప్ అయిన ధాన్యం కొనుగోలు చేయడం లేదు
లీన సాయి ప్రియ అచ్చంపాలెం, ఘంటసాల మండలం

ఘంటసాల మండలం తెలుగురావు పాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో ఈక్రాప్ అయినట్లు తన ఫోన్కు మెసేజ్ వచ్చింది, ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళితే ఈ క్రాప్ కాలేదని, తన పేరు లేదని అంటున్నారని, ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కరించాలని కోరుతూ గ్రామానికి చెందిన గాజుల లీన సాయిప్రియ మీకోసంలో అర్జీ సమర్పించారు.

చేనేత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి :
విఘ్నేశ్వర రావు, కప్పలదొడ్డి

2015లో కప్పలదొడ్డి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఇద్దరు చేనేత కార్మికులకు ఇంత వరకు ఎక్స్‌గ్రేషియా అందలేదని, వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరారు.



విరాళం అందిస్తున్న దృశ్యం

'స్పందన' మానసిక వికాస కేంద్రానికి చిన్నారుల సాయం

ప్రజాశక్తి-గన్నవరం : అమెరికాలో ఉంటున్న అన్నదమ్ములు హెల్ప్ ఇంగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రానికి సహాయం చేసి పెద్ద మనస్సు చాటుకున్నారు కాజా బ్రదర్స్. దీనికి సంబంధించిన ప్రత్యేక కథనం... సామాజిక బాధ్యతతో మానవత్వంతో స్పందించిన ఈ అన్నదమ్ములు ధాతత్వం ఎంతోమంది బాలలకు స్ఫూర్తి,ఆదర్శం.అమెరికాలోని వాషింగ్ టన్ స్టేట్ ఒలింపియార్ కు చెందిన అనురాగ్ కాజా (12) కాజా ప్రితీష్ (10) బ్రదర్స్ ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాల్లోని గన్నవరం దగ్గర దావాజీ గూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ సారథ్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక కేంద్రానికి తమ నాన్నమ్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో విశ్రాంత ఆచార్యులైన వేములపల్లి అనురాధ, తమ తల్లిదండ్రులైన ఆరతి,విజయ్ రానా కాజాతో కలిసి లో సందర్శించారు. ఈ బాలురు అమెరికాలో వారు చేసిన పనుల ద్వారా వచ్చిన సొమ్మును వారి నాన్నమ్మ విశ్రాంత ప్రొఫెసర్ వేములపల్లి అనురాధ చేతులమీదుగా సోమవారం భూరి విరాళం సంస్థకు అందించారు. సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ అనురాగ్ కాజా,ప్రీతీష్ లను పలువురు అభినందనలు తెలిపారు.

పుస్తకాలను చదవటం అలవాటు చేసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పుస్తకాలను చదివితే సబ్జెక్టు అర్థమవుతుంది, కావున పుస్తకాలను చదవటం అలవాటు చేసుకొని విషయ జ్ఞానం పెంపొందించుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు సూచించారు. అఖిల భారత చేతి వాత, గ్రాఫాలజీ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో 2024 జులై 14న దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి చేతిరాత పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వాత చూస్తే క్యారెక్టర్ తెలుస్తుందనే నానుడి ఉందని,. రైటింగ్ ప్రాక్టీస్ రాను రాను తగ్గుతున్న పరిస్థితులలో హ్యాండ్ రైటింగ్ పోటీలు విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని, స్ఫూర్తిని కలిగిస్తుందన్నారు. మంచి చేతి వాతతో పాటు వేగంగా రాయడం, రాసింది అర్థం కావాలని అప్పుడే విజయం సాధిస్తారని, ఐఏఎస్ వంటి పరీక్షల్లో ఐదు నిమిషాల్లో ఒకటిన్నర పేజీలు రాయాల్సి ఉంటుందని అన్నారు. అఖిలభారత చేతి వాత అండ్ గ్రాఫాలజీ అసోసియేషన్ కార్యదర్శి పి. భువనచంద్ర, ఆయా పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విద్యార్థులతో కలెక్టర్ డికె బాలాజీ

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన 'విక్కుర్తి'



ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల రెండో వార్డుకు చెందిన టిడిపి నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు మెగావత్ గోపి భార్య నాగమ్మ అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్.. గోపి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను గోపిని శ్రీనివాస్ పరామర్శించి నాగమ్మ మతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి శ్రీనివాస్ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసవెంట ఆయన మిత్రులు పులిగడ్డ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రి రమేష్‌బాబు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల మాతృమూర్తిని కోల్పోయిన చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి పేర్ని వెంకట మాధవేంద్ర కుటుంబ సభ్యులను, సోదరులను అవనిగడ్డ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు సింహాద్రి రమేష్ బాబు సోమవారం పరామర్శిం చారు. చల్లపల్లిలోని ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ మధుసూదనరావు గృహంలో భోగేశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

సృజనాత్మక శక్తికి చెస్ దోహదం



చెస్ క్రీడను ప్రారంభిస్తున్న ప్రశాంత్‌కుమార్


ప్రజాశక్తి-గన్నవరం : ఆడపిల్లల్లో మేధోశక్తి పెంపొందడానికి చెస్ క్రీడ ఎంతో దోహదపడుతుందని కస్టమ్స్ అడిషనల్ కమిషనర్ (చెన్నై) కాకరాల ప్రశాంత్ కుమార్ అన్నారు. సోమవారం గన్నవరం మండలం కేసరపల్లి సాయి శ్రీనివాస నగర్ కాలనీలో చెస్ జాతీయస్థాయి క్రీడాకారిణి గోలి సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "సంధ్య చెస్ (ఆడపిల్లలకు) క్లబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెస్ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని, భారతదేశంతో పాటు ఆంధ్రప్రదేశ్లో కూడా చెస్ అభివృద్ధి చెందుతుందన్నారు. చెస్ క్రీడకు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉందనీ, ఈ క్రీడలో రాణిస్తే భవిష్యత్తు ఎంతో బాగుంటుందని చెప్పారు. పిల్లల్లో మేధో శక్తిని పెంపొందించడానికి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి ఉపయోగపడుతుందని వివరించారు. జాతీయ చెస్ క్రీడాకారిణి సంధ్య మాట్లాడుతూ.. ఆడపిల్లలను చెస్‌లో నిష్ణాతులుగా తయారు చేయడం ద్వారా వారికి ఉజ్వలమైన భవిష్యత్తు అందించడానికి బాటలు వేస్తామన్నారు. సభాధ్యక్షులుగా మధు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హిమజా కన్స్ట్రక్షన్స్ ఎం.డి చలసాని నాగ సురేష్, కేసరపల్లి సర్పంచ్ చేట్రోలు లక్ష్మీ మౌనిక, చెస్ క్రీడాకారులు అక్రమ్, నిహారిక, వ్యాపారవేత్త నల్లా పవన్ కుమార్, టిడిపి నాయకులు రాజులపాటి శ్రీనివాసారావు పాల్గొన్నారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 13 మందికి రూ 11 లక్షల 48 వేల 417 సీఎంఆర్ఎఫ్ సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం గ్రామానికి చెందిన జెల్లిపల్లి రాణి గత కొంత కాలంగా అనారోగ్యంతో కారణంగా హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గత నెలలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో నెల రోజుల వ్యవధిలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్స నిమిత్తం 81,000 మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును సోమవారం టిడిపి నాయకులు శ్రీకాకుళం ఎంపిటిసి తాడికొండ చిన్నా బాధితులకు అందజేశారు. గ్రామ టీడీపీ అధ్యక్షులు దాసం రామకష్ణ, టీడీపీ నాయకులు పావులూరి పసి, జెల్ల శ్రీనివాస్, తమ్మన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలం లోని పలు సాగునీటి సంఘాల అధ్యక్షులు, టీడీపీ నేతలు సోమవారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు.కోడూరు మండలం సాలెంపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు బడే భావన్నారాయణ, వి.కొత్తపాలెం సాగునీటి సంఘ అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, రామకష్ణాపురం నీటి సంఘం అధ్యక్షులు దేవన బోయిన వెంకటేశ్వరరావు, ఉల్లిపాలెం నీటి సంఘం అధ్యక్షులు ఇంజనేని శివాజీ, టీడీపీ నాయకులు కాగిత రామారావు, మల్లా వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సుబ్బారావు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, పూతబోయిన కరుణకుమార్, పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న పేర్ని నాని

పేర్ని నానితో నాయకులు భేటీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : రేషన్ బియ్యం మాయం కేసులో గత వారం రోజులుగా మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో పేర్ని నాని సోమవారం ఆయన ఇంటి వద్ద ప్రత్యక్షమ య్యారు. మచిలీపట్నంలోని తన నివాసంలో పేర్ని నానిని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి జోగి రమేష్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ,నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆ పార్టీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. కాగా ఈ కేసులో పేర్ని సతీమణి జయసుధ వేసిన బెయిల్ పిటీషన్ ను కోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రేమజంట చిల్లకల్లు పోలీసులను ఆశ్రయించిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన మార్నాపూడి వంశీ, లింగాల గ్రామానికి చెందిన అంబోజి నాగశ్రీ గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. అమ్మాయి కుటుంబ పెద్దలు పెళ్లికి అంగీకరించలేదు. దీంతో ఈ నెల 13వ తేదీ ఇద్దరు ఇంట్లో నుండి వెళ్లిపోయారు. మండలంలోని తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో పెళ్లి చేసుకున్నారు. అనంతరం ఆదివారం రాత్రి చిల్లకల్లు పోలీసులను ఆశ్రయించారు. తన తల్లిదండ్రుల నుండి ప్రాణ హాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని నాగశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

చిరు వ్యాపారులకు ఫుడ్ కోర్టులో స్టాల్స్ కేటాయిస్తాం

కొత్త ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన ఎంఎల్ఎ గద్దె రామమోహన్



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తూర్పు నియోజకవర్గం పరిధిలోని కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఉన్న చిరు వ్యాపారులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వారికి న్యాయం చేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ హామీ ఇచ్చారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులతో కలిసి ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సోమవారం పర్యటించారు. అనంతరం అక్కడ ఉన్న చిరు వ్యాపారులతో ఆయన స్వయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ కొత్త గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న సర్వీస్ రోడ్డు లో ట్రాఫిక్ కు ఇబ్బందిగా ఉందని కారణంతో అక్కడ ఉన్న వ్యాపారులను సమీపంలోని రోడ్డులోకి చిరు వ్యాపారులను మార్చారన్నారు. త్వరలో ఈ పరిసర ప్రాంతాల్లో రెండు ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఆ ఫుడ్ కోర్టులో వ్యాపారులకు ఇష్టమైతే అక్కడ స్టాల్స్ కేటాయించేలా చూస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వ్యాపారులకు హామీ ఇచ్చారు. త్వరలోనే ఇక్కడ నుంచి నిడమానూరు వరకు ఫ్లైవోవర్ నిర్మాణం చేసే పనులు ప్రారంభమవుతాయని, ఆ ఫ్లై వోవర్ పనులు పూర్తి అయిన తర్వాత ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు నిర్వహించేలా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అప్పటివరకు ట్రాఫిక్ ఇబ్బంది లేని ప్రాంతంలో వ్యాపారాలను కొనసాగించాలన్నారు. చిరు వ్యాపారులను ఏ విధమైన ఇబ్బంది కలిగించవద్దని ఆయన ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. వ్యాపారాలను ప్రోత్సహించి వారికి అండగా ఉండేది తమ కూటమి ప్రభుత్వమే నని అన్నారు. వ్యాపారులకు ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబురావు, గద్దె రమేష్, బండి కోమలి తోపాటుగా ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



కార్మికుడి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : కొండపల్లి ఐడిఎలో హెచ్‌పి ఆయిల్ టెర్మినల్ ప్లాంట్‌లో రైల్వే వ్యాగన్ కాంట్రాక్ట్ వర్కర్ పి.శంకర్‌రావు, ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన డి.వెంకటేశ్వరరావు కుమారుడు జీవన్‌కు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతూ టెర్మినల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి ఎం.మహేష్, హెచ్‌పి ఆయిల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ హెచ్‌పి ఆయిల్ టెర్మినల్ యాజమాన్యం, కాంట్రాక్టర్ తక్షణమే కాంట్రాక్ట్ వర్కర్స్‌కు పని అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలకు పైగా సంస్థ అభివృద్ధి కోసం పని చేసిన కార్మికులకు యాజమాన్యం అండగా నిలవడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ బి శేఖర్, సభ్యులు పిచ్చయ్య, జయరాజు, బాలకృష్ణ, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: భీమవరం దళితుల భూసమస్యను పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.శివనాగరాణి కోరారు. ఈ మేరకు చిల్లకల్లు



గ్రామంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భీమవరం గ్రామానికి చెందిన లబ్ధిదారులు తమ భూమిని తమకు అప్పగించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం చిలకల్లు గ్రామ రెవెన్యూ పరిధిలో 1974 సంవత్సరం నుండి నుంచి ఫీల్డ్ లేబర్ సొసైటీగా 68 ఎకరాల భూమిని వత్సవాయి మండలం భీమవరం గ్రామం దళితులు, బీసీలు, మైనార్టీలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. భూమిలోకి లబ్ధిదారులను వెళ్లనీయకుండా పెత్తందార్లు బెదిరిస్తున్నారని, రాత్రి సమయాల్లో ట్రాక్టర్లు పెట్టి దున్నుతూ పంటను నష్టపరుస్తున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకొని సాగు చేస్తున్న వారికి పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.కృష్ణ సిఐటియు నాయకులు బి.రాము, రవి, రాములు, సుబ్బారావు, పిచ్చయ్య, పార్వతి, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట: పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్‌వి సూర్యనారాయణ అన్నారు. సోమవారం విసన్నపేట యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడలో జరిగే యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా శాఖ రూపొందించిన ఇన్కమ్ ట్యాక్స్ కరపత్రాలు, స్వర్ణోత్సవ ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ చంటిబాబు, ఎ మురళీకృష్ణ, కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణారెడ్డి, కె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రపతి పర్యటన బందోబస్తుపై సిపి సమీక్ష



మాట్లాడుతున్న సిపి రాజశేఖర్‌బాబు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 17న మంగళగిరి ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ హాజరవుతున్న నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఇతర పోలీసు అధికారులతో కలిసి సిటీ ఆర్మడ్ రిజర్వ్ గ్రౌండ్‌లో బందోబస్త్ విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నగర సిపి మాట్లాడుతూ రాష్ట్రపతి గన్నవరం విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి రోడ్డు మార్గం గుండా విజయవాడ మీదుగా మంగళగిరి ఎయిమ్స్ చేరుకుంటారన్నారు. సాయంత్రం కార్యక్రమం ముగిసిన అనంతరం విజయవాడ మీదుగా గన్నవరం విమానాశ్రయంకు చేరుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో గూడవల్లి నుండి వారధి వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర రూట్ బందోబస్త్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ట్రాఫిక్ జామ్ లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు కె.ఉమా మహేశ్వరరాజు, ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ప్రసాద్ పాల్గొన్నారు.

బాదంతో చక్కని ఆరోగ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

బాదం తీసుకోవడం వలన ఆరోగ్యంతో పాటు ఉల్లాసంగా ఉంటారని ప్రముఖ ఫిట్నెస్ కోచ్ యశ్మీన్ అన్నారు. నగరంలోని ఓ హోటల్లో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదం వలన చురుకుగా ఉంటారని అన్నారు. ఒత్తిడిని కూడా జయించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ బాదం తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ బాదం వివిధ కార్యక్రమాల సందర్భంగా బహుమతులను ఇవ్వడం వలన మంచి స్నేహ భావం పెంపొందుతుందని అన్నారు.

క్రీడాకారులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం, మల్లేలలోని నన్నక నరేం ద్ర ధనలక్ష్మి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణప్రసాద్ నాయక్ కబడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ చేశారు. రూ. 8000 విలువగల ఈ దుస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేముల శ్రీధర్, ఉపాధ్యాయుల చేతుల మీదుగా సోమవారం క్రీడాకారులకు అందజేశారు.





116 మంది విద్యార్థులకు భోజనం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు కె. మహాలక్ష్మి సెమీ క్రిస్మస్ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం, చికెన్, అరటి పండ్లు అందించారు. 116 మంది విద్యార్థులకు భోజనం ఏర్పాట్లు చేశారు.

నేటి నుంచి అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-మైలవరం

2025-26 లోకలైజేషన్ ఆఫ్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ మైలవరం మండల పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించి అధికారులకు ఈనెల 17,18 తేదీలలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం హాలు నందు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనురాధ ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. మండల పరిధిలోని వివిధ శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు, 13 గ్రామ పంచాయతీలలో గ్రామ పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ సిబ్బందికి రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-విస్సన్నపేట

తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని విసన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించి తెలంగాణ రాష్ట్రానికి చెందిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ ఎం.రామశేషయ్య తెలిపారు. గ్రామంలోనిబాలమ్మ, ఆకుల ప్రభావతిల నుండి 72 తెలంగాణ మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని ఇరువురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈదాడు ల్లో సిబ్బంది కె. మధు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను కొనసాగించాలి

విజయవాడలో 50 గంటల ఆత్మగౌరవ దీక్ష ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: వాలంటీర్లకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ నందు 50 గంటల ఆత్మ గౌరవ దీక్షను వాలంటీర్లు చేపట్టారు . దీక్ష శిబిరాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య, ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర, సిపిఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్లు వాలంటీర్లకు పూలదండలు వేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ లేదని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తూ జీవో ఇవ్వలేదని మంత్రులు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. 45 సంవత్సరాల దీర్ఘ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఆ విషయం తెలియదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం జీవో ఇవ్వకపోతే ఈ ప్రభుత్వంలో నూతన జీవో ఇస్తే ఎవరు వద్దన్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటీర్ల విషయంలో మాట దాటేయడం సరికాదని అన్నారు. వాలంటీర్లు వ్యవస్థను కొనసాగించాల్సిందేనని వాలంటీర్లకు న్యాయం చేసేంత వరకు ఏఐవైఎఫ్ పోరాడుతుందని అన్నారు. విజయవాడ వరదల సమయంలో వాలంటీర్లతో సేవలు చేయించుకున్న ప్రభుత్వం, నేడు జీవో లేదని మంత్రి ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు, సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు జంగల చైతన్య కుమార్, అధ్యక్షులు గుజ్జుల వలరాజు తదితరులు పాల్గొన్నారు.

